# చాకలి ఐలమ్మకు ఘన నివాళి



**శెనార్తి మీడియా, బెజ్జంకి:**

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కత్తి రమేశ్ గౌడ్, రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, దేవస్థానం మాజీ చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్, వార్డు సభ్యులు బోనగం రమేష్ గౌడ్, పూర్మ నారా యణ రెడ్డి, బోనగిరి శ్రీనివాస్, బోనాల మల్లేశం, గుబీరె కిషన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకటి రాములు, వడ్లురి సాయిలు, వడ్లూరి శ్రీనివాస్, సంఘ రమేష్, అమరాజు ప్రశాంత్, అమరాజు నవీన్, మాతంగి భాస్కర్, కూరెళ్ళ బాల య్య, పట్నం రామచంద్రం, వేములవాడ పరమేశ్, జెరిపోతుల మల్లేశం, బోనగిరి కనకయ్య, వడ్లురి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ క్రాప్ సర్వేను పర్యవేక్షించిన జిల్లా వ్యవసాయాధికారి




**శెనార్తి మీడియా, బెజ్జంకి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే (డీసీఎస్) పంట నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారి స్వరూప రాణి శుక్రవారం చీలాపూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి రైతు తాను సాగు చేసిన పంటను సర్వే నంబర్ వారీగా గ్రామ వాలంటీర్ వద్ద ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకోకపోతే విక్రయ సమయంలో ఇబ్బందులు ఎదురై నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సంతోష్, ఏఈవోలు మౌనిక, సాయిచరణ్, రైతులు పాల్గొన్నారు.

## దాచారంలో 800 మొక్కలు నాటిన సర్పంచ్



**శెనార్తి మీడియా, బెజ్జంకి:** గ్రామాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో దాచారం గ్రామ సర్పంచ్ బైరా మానస రాజేందర్ ఆధ్వర్యంలో ఎస్టీ కాలనీ రోడ్డు నుంచి స్మశానవాటిక వరకు సుమారు 800 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. నాటిన మొక్కలను సంరక్షించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని, క్రమం తప్పకుండా నీరు అందించి పెంచుతామని తెలిపారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్స్, వార్డు సభ్యులు గాదగోని అశోక్, సావనపల్లి రాజు, నేతి మహేష్, కనగండ్ల సోని, చంద్రయ్య, ఓరుగల శంకర్, ఐల్లయ్య, రాజేశం, భాస్కర్, లింగం, బాలరాజు, మురళి, రమ తదితరులు పాల్గొన్నారు





# 22ఏ జాబితా అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

22ఏ నిషేధిత భూముల జాబితా రూపకల్పనలో జరిగిన తప్పిదాలు, అక్రమ చేర్పులు, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అనిల్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 22ఏ జాబితాలో తప్పిదాలు జరిగినట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంగీకరించిన నేపథ్యంలో జిల్లాలోనూ జరిగిన అవకతవకలపై విచారణ జరిపించి వాస్తవాలను బహిర్గతం చేయాలని కోరారు. 22ఏ జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, రెవెన్యూ శాఖ తప్పిదాలకు నైతిక బాధ్యత వహించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండు కొమురయ్య, వంకాయగుడెం సర్పంచ్ వెన్నం మల్లేశ్, నాయకులు దొంగల రాములు, జంగ జైపాల్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, బిజిలి సారయ్య, జక్కి నరేష్, కనకం కుమార్, పెసరి వీరార్జున్, శ్రీనివాస్, వెంకటేష్ పాల్గొన్నారు.

**గన్నేరువరంలో..**



**శెనార్తి మీడియా, గన్నేరువరం:** రాష్ట్రవ్యాప్తంగా 22ఏ నిషేధిత భూముల జాబితాలో చోటుచేసుకున్న తప్పిదాలు, అక్రమ చేర్పులు, రికార్డుల మార్పులపై సమగ్ర విచారణ జరిపించాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, బీజేపీ గన్నేరువరం మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ డిమాండ్ చేశారు. తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సొల్లు అజయ్ వర్మ, ఏలేటి చంద్రారెడ్డి, బండి తిరుపతి, మచ్చ సాయికృష్ణ, పుల్లెల రాము, సిహెచ్ చంద్రయ్య, బద్దం అనంతరెడ్డి, గూడూరి జగన్, జీల ఎల్లయ్య, దానవేణి ప్రశాంత్, చొక్కాల లక్ష్మయ్య, రామకృష్ణ రెడ్డి, కుర్ర హరీష్, సందవేణి ప్రశాంత్ యాదవ్, గంట గౌతమ్, గంగాధర తిరుపతి, బద్దం రాజిరెడ్డి, మద్దూరి మహేష్, మల్ల మహేష్, చెక్కిళ్ల చంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బెజ్జంకిలో..**

**శెనార్తి మీడియా, బెజ్జంకి:** 22ఏ నిషేధిత భూముల జాబితాలో జరిగిన అక్రమాలు, తప్పిదాలపై సమగ్ర విచారణ జరపాలని బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంగ రవి, వడ్లూరు సాయిలు, దొమ్మాటి రాములు, వడ్లూరు శ్రీనివాస్, గుంటి రాయమల్లు, లోనే నర్సింగం, నూనె అంజన్న, చంద్రయ్య పాల్గొన్నారు.

## దళితులను అవమానించిన వారిపై కేసులు పెట్టాలి



**శెనార్తి మీడియా, బెజ్జంకి:** దళితులను అవమానించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొంకటి రాములు డిమాండ్ చేశారు. శుక్రవారం బెజ్జంకి మండల కేంద్రంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ ఫామ్‌హౌస్ ముట్టడికి వెళ్లిన దళితులు తాకిన నేలను పసుపు నీళ్లతో కడగడం తీవ్ర అవమానమని అన్నారు. దళితులను మోసం చేసిన బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌ను బూతులు తిట్టడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రొడ్డ ఐలయ్య, కత్తి రమేష్, మచ్చ కుమార్, బోనగిరి ప్రసాద్, మాతంగి భాస్కర్, బోనగం రమేష్, పూరమ నారాయణ రెడ్డి, బోనాల మల్లేశం, దొమ్మట శ్రీహరి, కర్రవుల తిరుపతి, భావండ్ల లింగం, మల్లేశం, బోనగిరి కనుకయ్య తదితరులు పాల్గొన్నారు



## కేశవపట్నం బస్టాండ్‌ను తనిఖీ చేసిన డీఎం

**శెనార్తి మీడియా, శంకరపట్నం:** హుజురాబాద్ డిపో నూతన డీఎం టి. దయాకర్ కేశవపట్నం బస్టాండ్‌ను తనిఖీ చేశారు. అనంతరం కేశవపట్నం మోడల్ స్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది డీఎం టి. దయాకర్‌ను ఘనంగా సన్మానించారు. పాఠశాల సిబ్బందితో డీఎం పలు అంశాలపై మాట్లాడారు.



## కన్నాపూర్ లో విద్యార్థులకు యూనిఫాం, షూస్ పంపిణీ

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామ స ర్పంచ్ నూనె రమాదేవి శ్రీనివాస్ యూని ఫాం, షూస్ పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ యూనిఫాం విద్యార్థుల్లో ఐక్యతను చాటుతుందని తెలి పారు. విద్యార్థులంతా ప్రతిరోజూ చక్కగా యూనిఫాం ధరించి పాఠశాలకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జీవన్ రెడ్డి, రామానంద తీర్థ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి చిరస్మరణీయం

**శెనార్తిమీడియా,శంకరపట్నం :**

భూమి కోసం.. భుక్తి కోసం.. వెట్టి చాకిరీ విముక్తి కోసం, గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని రజక సంఘం అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి,మార్కెట్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు ఎనుగుల అనిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కేశవపట్నం బస్టాండ్ ప్రాంతంలో ఆమె విగ్రహానికి ఆయా పార్టీల నాయకులు పూలమమాలలు వేసి నివాళులర్పించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో పలు గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## వెలిచాల జీపీకి ఐఎస్వో గుర్తింపు

- మంత్రి సీతక్క చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకున్న పాలకవర్గం



**శెనార్తిమీడియా, రామడుగు :** గ్రామ పంచాయతీ పాలనలో పారదర్శకత, నాణ్యమైన ఈ -పంచాయతీ సేవలు, ప్రజల భాగస్వామ్యంతో కూడిన సుపరిపాలన అందిస్తున్నందుకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామ పంచాయతీకి అంతర్జాతీయ ప్రమాణాల గుర్తింపు సంస్థ నుంచి ప్రతిష్టాత్మక ISO 9001:2015 సర్టిఫికెట్ లభించింది. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) చేతులమీదుగా సర్పంచ్ వీర్ల నర్సింగారావు, పాలకవర్గ సభ్యులు ఈ ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వేగవంతమైన, మెరుగైన డిజిటల్ సేవలు అందిస్తూ, ప్రజల భాగస్వామ్యంతో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దిన వెలిచాల పాలకవర్గాన్ని అభినందించారు. ఇతర పంచాయతీలు వెలిచాల గ్రామాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని సూచించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య పాలకవర్గాన్ని అభినందించారు.

## గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

**శెనార్తి మీడియా, శంకరపట్నం:** ఈ నెల 16న మండల పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనిత ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల అధికారులు, సర్పంచులు హాజరు కావాలని ఆమె కోరారు.

## ఉపసర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శిగా చింతం రాజేశం



**శెనార్తి మీడియా శంకరపట్నం :** ఉప సర్పంచుల ఫోరం జిల్లా కార్యదర్శిగా కరీంపేట ఉపసర్పంచ్ చింతం రాజేశంను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని విజయకుమార్ శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా మండల ఉపసర్పంచుల ఫోరం సభ్యులు రాజేశంను సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు ఆకుబత్తిని విజయకుమార్‌తో పాటు ఫోరం నాయకులకు రాజేశం కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉపసర్పంచుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## పాపయ్యపల్లిలో బోర్‌వెల్ ప్రారంభం



**శెనార్తి మీడియా, శంకరపట్నం:** కేశవపట్నం గ్రామ పంచాయతీ పరిధిలోని పాపయ్యపల్లిలో శ్రీ శివ పంచాయతన సహిత శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద నూతన బోర్‌వెల్ పనులను బీజేపీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిల్ శుక్రవారం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ చొరవతో బోర్ వెల్ మంజూరైనట్లు అనిల్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఎనుగుల యాదగిరి, దేవేందర్ రెడ్డి, బాగోతం చేరాల్, లక్ష్మయ్య, పైడి, చెంచు రాజు, మీస మల్లేష్, దేవేందర్, శ్రీకాంత్, చెంచు సంపత్, వంకాయగూడెం సర్పంచ్ వెన్నం మల్లేశం, కొయ్యడ అశోక్, జంగ జైపాల్, బొడిగె నరేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## అదుపుతప్పిన బైక్.. యువకుడికి గాయాలు

**శెనార్తి మీడియా, శంకరపట్నం:**

మండల కేంద్రంలోని జాతీయ రహదారి 563పై ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ఉదయం మోటార్‌సైకిల్ అదుపుతప్పి కిందపడటంతో కరీంనగర్‌కు చెందిన జూపాక సాయికుమార్ (26)కు గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం కరీంనగర్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఎడమ చేతి చిటికెన వేలు నుజ్జునుజ్జు కాగా, శరీరమంతా స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ గూడూరి సతీష్ రెడ్డి, పైలట్ మత్తి గోపికృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

